జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం 28-4-2025


# మారనున్న సహకార రూపు రేఖలు

కరీంనగర్ ఏప్రిల్ 27 :

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 106 సంవత్సరాల క్రితం రైతులకోసం రైతులతో ఏర్పడిన సహకార సంఘాల ను ఇక రైతు ఉత్పత్తిదారుల సంస్థలుగా మార్చుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. దీంతో పలు పీఏసీఎసలను ఎఫ్‌పీవో (ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్)లుగా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇప్పటికే జిల్లా సహకార కేంద్ర బ్యాంకులోని పీఏసీఎసలు అన్నీ లాభాల బాటలో ఉండటంతోపాటు డీసీసీబీ దాదాపు రూ.3 వేల కోట్ల టర్నోవర్ చేరుకొని రాష్ట్రంలో ద్వితీయ స్థానానికి ఎదిగింది. ఇలాంటి సమయంలో లాభాల్లో ఉన్న పీఏసీఎసలను సహకార శాఖ పరిధిలోకి మార్చితే పీఏసీఎసలకు లాభం ఏమిటన్న ప్రశ్న తలెత్తుతోంది. పీఏసీఎసల ద్వారా విత్తనాలు, ఎరువుల విక్రయాలతోపాటు ధాన్యం కొనుగోలుతో లాభాల బాట పట్టాయి. ఈ నేపథ్యంలో సహకార శాఖకు సొసైటీలను బదలాయించడం వల్ల భవిష్యత్‌లో సొసైటీలు దెబ్బతినే ప్రమాదం లేకపోలేదన్న చర్చ సాగుతోంది. దశాబ్ధాల క్రితం ఏర్పాటు చేసిన ప్రాథమిక సహకార సంఘాల ను రైతు ఉత్పత్తిదారుల సంస్థగా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 311 పీఏసీఎసలను ఎఫ్‌పీవోలుగా మార్చింది. ఇందులో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సొసైటీలను మార్పు చేయక తప్పలేదు.అయితే ఇప్పటికే ఉద్యోగులు, సిబ్బంది కొరత ఉండగా, సహకార శాఖకు ఎఫ్‌పీవోల నిర్వహణ బాధ్యత ఎంతవరకు సాధ్యమవుతుందనే దానిపై సందేహాలు వ్యక్తవుతున్నాయి.



- పీఏసీఎస్‌లను ఎఫ్‌పీవోలుగా మారుస్తూ ఉత్తర్వులు
- తొలివిడతలో ఉమ్మడి జిల్లాలో 36 పీఏసీఎసల ఎంపిక
- ఇకపై సహకార సంఘాలు.. రైతు ఉత్పత్తిదారుల సంస్థలు
- సహకార శాఖ పరిధిలోకి సొసైటీల మార్పుపై చర్చ

## రజతోత్సవ సభకు భారీగా ఎమ్మెల్యే గంగుల సైన్యం

**కరీంనగర్ నుంచి 200 బస్సులలో బిఆర్ఎస్ శ్రేణులు**

**బస్సుపై నిల్చొని జోష్ నింపిన గంగుల కమలాకర్**

కరీంనగర్ రూరల్,ఏప్రిల్ 27,ప్రజాజ్యోతి:
కరీంనగర్ నియోజకవర్గం నుండి వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు వరంగల్ లోని ఎల్కతుర్తిలో ఆదివారం జరిగే బీఆర్ఎస్ రజోత్సవ బహిరంగ సభకు తరలి వెళ్లారు, మాజీమంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు,నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ తో కలిసి చింతకుంటలోని జిల్లా పార్టీ కార్యాలయంలో,బొమ్మకల్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

మిగతా 4లో...




## కారును ఢీకొన్న బైక్

**రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వలస కార్మికుల మృతి**



4 లో..

# మట్టి తరలింపులో అశ్రద్ధ...వాహన చోదకులకు తప్పని తిప్పలు

**- చర్చనీయాంశంగా మారిన ఆర్జీ-3 ఎకోపార్క్ నిర్మాణం**



**రామగిరి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :**
సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఏరియాలోని జి.ఎం. కార్యాలయం ఎదురుగా నిర్మాణంలో ఉన్న ఎకో పార్క్ నిర్మాణం ప్రారంభించినప్పటినుండి నిత్యం ఏదో ఒక అంశంతో వార్తల్లో నిలుస్తుంది. పన్నూరు గ్రామపంచాయతీ పరిధి వైపు కరకట్ట శుభ్రంలో సంబంధిత గుత్తేదారు నిర్లక్ష్యం చూపిస్తున్నాడని గ్రామస్థులు ఫిర్యాదులు చేయాగ పలు దినపత్రికల్లో వార్త కథనాలు ప్రచురితమయ్యాయి. ఇప్పుడు పార్క్ నిర్మాణం కోసం మట్టి తరలింపు పనుల అశ్రద్ధ మరోసారి ఎకో పార్క్ నిర్మాణాంశం చర్చనీయాంశమవుతోంది. ఏఎల్పి నుండి ఎకో పార్క్ నిర్మాణం కొరకు మట్టినీ తరలిస్తున్న తీరుపై ఏఎల్పీ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అశ్రద్ధతో జరుపుతున్న మట్టి తరలింపుతో కార్మికుల భద్రతను తీవ్రంగా ప్రమాదంలో ముంచుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏఎల్పి గని దగ్గరి నుండి భారీగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లు మితిమీరిన వేగంతో అధిక లోడుతో రహదారులపై పరుగులు పెడుతున్నాయి. దీని వల్ల ఏఎల్పి గనికి వెళ్లే రహదారులపై మట్టి పెళ్ళలు పడి వాహనదారులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. పడిన మట్టిపెళ్లలతో వాహనాలు జారి ప్రమాదాల అవకాశాలు పెరిగాయి. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు, గనిలో విధులకు హాజరయ్యే కార్మికులు రోజూ ప్రమాదానికి ఎక్కడ గురవుతామేమోనని అబద్ధత భావాన్ని వెలుబుచ్చుతున్నారు. ప్రతిరోజూ వీటి మధ్య ప్రయాణించాల్సి వస్తోందని, వాహనాలు మట్టిలో చిక్కిపోతున్నాయని, విధులకు హాజరయ్యే సమయంలో ద్విచక్ర వాహనాదారులు జారి పడుతున్నారని కార్మికులు వాపోతున్నారు. ఈ విషయంపై కార్మికులు పలు ట్రాక్టర్ డ్రైవర్లను ప్రశ్నించినపుడు వారు అవమానకరంగా ప్రవర్తిస్తూ “ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో” అంటూ ధీమా చూపుతున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. అశ్రద్ధతో సంబంధిత గుత్తేదారు తరలిస్తున్న మట్టి ట్రాక్టర్ లతో కార్మికుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారిపై పేరుకుపోయిన మట్టిని వెంటనే తొలగించాల్సిన అవసరం ఉందని, ట్రాక్టర్ల వేగాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితిని పరిశీలిస్తే ఁ ప్రధాన రహదారి మట్టితో కప్పిపోవడం, ద్వి చక్ర వాహన ప్రయాణాలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్పష్టంగా కనిపిస్తోంది. సాయంత్రం, రాత్రి వేళల్లో మట్టి నుంచి లేచే దుమ్ము వలన దృశ్యమానం మరింతగా తగ్గి ప్రమాదం ఉంది. ఈ పరిస్థితులు కార్మికుల భద్రతకు తీవ్ర ముప్పుగా మారతాయని ప్రజలు హెచ్చరిస్తున్నారు. సింగరేణి యాజమాన్యం తక్షణమే స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే పెద్ద ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తున్నారు.

# కర్రెగుట్టలో నరమేధాన్ని ఆపాలని న్యూడెమోక్రసీ నిరసన

**గోదావరిఖని , ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)**
కర్రిగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న నరమేధాన్ని ఆపివేయాలని సీపీఎం (ఎల్) న్యూ డెమోక్రసీ డిమాండ్ చేసింది.ఈ మేరకు పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆదివారం గోదావరిఖనిలో నల్ల జెండాలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ మాట్లాడుతూ చత్తీస్ ఘడ్,తెలంగాణ సరిహద్దులో గల కర్రెగుట్ట నాలుగైదు రోజులుగా యుద్ధ క్షేత్రాన్ని తలపిస్తున్నదనీ,ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి,గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతు న్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికీ హెలికాప్టర్స్,డ్రోన్ ల ద్వారా దాదాపు 20 వేల మంది సాయుధ పోలీస్ బలగాలతో ప్రతిరోజు ఎన్కౌంటర్స్ జరుగుతున్నాయన్నారు.అడవులన్నీ బాంబుల మోతలతో తల్లడిల్లుతున్నాయనీ,కర్రెగుట్ట పై ప్రాంతంలో ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న రెండు బేస్ క్యాంపుల నుండి ఇటు తెలంగాణ, అటు చత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లోని అడవి ప్రాంతాల్లో ముఖ్యంగా ఆదివాసులను వందలాదిగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారనీ,అమాయకులను కాల్చి చంపి మావోయిస్టులుగా చిత్రించే ప్రమాదం ఉన్నదన్నారు.కర్రెగుట్ట ప్రాంతం నుండి అన్ని రకాల సాయుధ పోలీస్ బలగాలని వెంటనే ఉపసంహరించాలని,అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులని




వదిలిపెట్టాలని,ఆపరేషన్ కగార్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కర్రెగుట్ట బేస్ క్యాంపులను వెంటనే ఎత్తివేయాలని లేనిపక్షంలో ఆందోళనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని నరేష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎ.వెంకన్న,బి అశోక్,చిలుక శంకర్,ఈదునూరి రామకృష్ణ,ఐ.రాజేశం,కొండ్ర మొగిలి,గుండేటి మల్లేశం,బి. బుచ్చమ్మ,ఈ.మంగ,ఎడ్ల రవికుమార్,బి.కొమరయ్య, ఎం.కాంత య్య,ఎస్ ప్రసాద్,ఆర్. రాయమల్లు, వి.రాజనర్సు, ఓ.సుధాకర్, దుర్గం పోచయ్య,స్వామి,నారాయణ,ప్రవీణ్ పాల్గొన్నారు.

## వీర్నపల్లి మండలంలో మోదీ మన్ కి బాత్

**వీర్నపల్లి ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):**
వీర్నపల్లి మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడే 121 వ మన్ కి బాత్ ప్రోగ్రాం వీక్షించడనికి సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్ గూడూరి భాస్కర్ ముఖ్యఅతిథిగా వచ్చి మండల నాయకులతో కలిసి కార్యక్రమన్ని చూడటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు లాక్పతి నాయక్ ఆధ్వర్యంలో ప్రధాని మన్ కిబాత్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం లో. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ప్రధాన కార్యదర్శులు పిట్ల నాగరాజు, భట్టు పిర్యా,మాలోత్ ప్రకాస్ నాయక్,బానోత్ శ్రీనివాస్ నాయక్, మడుగుల లింబాద్రి, భూత ఎల్లయ్య, మామిండ్ల మల్లయ్య, ఇస్లావత్ రాజు, భూక్యా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్ తరలింపు కోసం
# శ్రీ వరసిద్ధి కాలనీవాసుల నిరసన




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి)**
కరీంనగర్ నగరపాలక సంస్థ కోతిరాంపూర్ 9వ డివిజన్ లోని శ్రీ వరసిద్ధి వినాయక కాలనీ వాసులు డంపింగ్ యార్డ్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం రోజున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వరసిద్ధి వినాయక కాలని నుండి కోతిరాంపూర్ చౌరస్తా వరకు శాంతియుత ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ ప్రముఖులు మాట్లాడుతూ డంప్ యార్డ్ తొలగింపు కోసం, సమస్య పరిష్కారం కోసం నేడు పార్టీలకతీతంగా ఇట్టి నిరసన చేపట్టడం జరిగిందన్నారు. కోతి రాంపూర్ ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డంపు యార్డును శాశ్వతంగా తొలగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ రాంపూర్ ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిందన్నారు. ప్రజల ఆరోగ్యాలకు , జీవితాలకు డంపింగ్ యార్డ్ పెను ప్రమాదంగా మారిందని తెలిపారు.ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, మున్సిపాలిటీ అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ తొలగించడానికి చర్యలు చేపట్టాలని, లేకపోతే తమ పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వరసిద్ధి వినాయక కాలనీ అధ్యక్షులు నా రెడ్డి గుణేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొద్దుల జగదీష్, ప్రధాన కార్యదర్శి బండిపల్లి పరశురాములు, రామన్న, ఇజ్జగిరి శ్రీనివాస్ ,గంటా మోహన్ రెడ్డి ,హరి మోహన్, మాజీ కార్పొరేటర్ లెక్కల వేణు, విజ్ఞాన్ శ్రీనివాస్, బిజెపి ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి మాసం గణేష్, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవాలకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

**వీర్నపల్లి,ఏప్రిల్27(ప్రజాజ్యోతి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం నుండి బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజు మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బి ఆర్ ఎస్ పార్టీ అధినేత తెలంగాణ సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడే 25 వసంతల రజతోత్సవ సిల్వర్ జూబ్లీ వేడుకలకు మండలంలోని అన్ని గ్రామంలలో బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణలు చేసి వీర్నపల్లి మండలం నుండి రైతులు బి ఆర్ ఎస్ పార్టీ అన్ని శాఖల కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు యువకులు బి ఆర్ ఎస్ పార్టీ అభిమానులు అధికసంఖ్యలో తరలి వెళ్లడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో గుజ్జుల రాజిరెడ్డి, మడుగుల మల్లేశం,బోయిని రవి,గుగు లోతు శ్రీరాం నాయక్,గుగులోతు రమేష్ నాయక్,దర్శనాల రామస్వామి, గద్దరాశి భగవంతం, కంటం రజినీకాంత్,కంటం నాగరాజు,గంగాధరి రాజు, పసుల బాబు, గంగాధరి అనిల్, జోగుల నవీన్ ఉన్నారు.

## ఉగ్రవాదుల దాడిలో
## మరణించిన వారిఆత్మకు శాంతి కలగాలి

**-మండల సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు**



**వీర్నపల్లి ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామలో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులు అర్పిస్తున్నా కాంగ్రెస్ పార్టీ వీర్నపల్లి మండల సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం ప్రేమ సోదర భావం కలిగిన దేశమని ఇక్కడ ద్వేషం భయానికి చోటు లేదాని ఎట్టి పరిస్థితిలోనూ ఉగ్రవాదాన్ని సహించమని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా భారతీయు లంతా ఎక్కతాటిపైకి వచ్చి పోరాడలని అన్నారు.

## సాయి మహిళ సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం



**చొప్పదండి, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలంగుమ్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం దేవాలయ కమిటి ఆహ్వానం మేరకు సాయి మహిళా సేవా సమితి ప్రధాన సభ్యులు దండె లావణ్య అధ్వర్యంలో 11సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారు. ఆలయ కమిటి సభ్యులు, గ్రామ ప్రజలు ఆద్యాత్మీక కార్యక్రమాన్ని తిలకించారు. సేవా సమితి బృందం చాలా అద్భుతంగా పారాయణం చెశారని ఆలయ కమిటి సభ్యులు అభినందించారు.మరోకసారి సేవా సమితిని ఆహ్వానిస్తామని తప్పకుండా రావాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం షిర్డిసాయి భజనమండలి బృందం సంకీర్తనలు ఆలపించారు. కాగా సేవా సమితి సభ్యులను సాయిబాబా ఆలయ ట్రస్ట్ చైర్మన్ గుర్రం హనుమంత రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు, భజనమండలి సభ్యులు దండె లావణ్య, ధూస లావణ్య, స్వతంత్ర భారతి, దండె జమున, రమాదేవి, కావ్య, బ్రహ్మణపెల్లి లత, వెంగళ భారతి, కొత్తపెల్లి మంజుల, తిక్క అనూరాధదండె లింగన్న, దూస రాము, పూదరి లస్మయ్య, రాములు, కొక్కుల మునిందర్, మంచికట్ల మల్లేశం బత్తుల రవి ,బ్రహ్మణపెల్లి నాగ రాజుచారి తదితరులు పాల్గోన్నారు.

## జీఎం గుంజపడుగు రఘుపతికి ఘన సన్మానం

**రామగిరి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :**



సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో ఆదివారం స్థానిక క్రీడాకారులు, క్లబ్ సభ్యులు కొత్తగూడెం కార్పొరేట్ జనరల్ మేనేజర్ (హెచ్.ఆర్డీ) గా నియమితులైన గుంజపడుగు రఘుపతిని ఘనంగా సన్మానించారు. ఆర్జీ-త్రీ ఏరియా ఎస్వో టూ జీఎంగా విధులు నిర్వహిస్తూ, స్థానికంగా ప్రతినిత్యం స్టేడియంలో వాకింగ్ చేసే రఘుపతిని క్రీడాకారులు స్నేహపూర్వకంగా, సన్మానం చేసి, ఆయన సేవలను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు క్రీడా ప్రముఖులు, క్లబ్ సభ్యులు ఆయనకు అభినందనలు తెలియజేసి, రఘుపతి అద్భుతమైన నాయకత్వం, శారీరక ఆరోగ్యం పట్ల చూపిన ఆసక్తి పై ప్రశంసలు కురిపించారు. “ప్రతినిత్యం వాకింగ్ చేస్తూ, క్రీడలను ప్రోత్సహించడం, యువతలో శారీరక ఆరోగ్యంపై అవగాహన పెంచడం నిజంగా అవసరమైనదని, పదోన్నతి సమయంలో నా సేవలను గుర్తించి ఈ ఘన సన్మానం ఇచ్చినందుకు క్రీడాకారులకు, స్థానిక ప్రజలకు ధన్యవాదాలు,” అని హెచ్ఆర్డీ జీఎం రఘుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పివి రావు తో పాటు వాలీబాల్ టీం, మార్నింగ్ వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పహాల్గం మృతులకు చర్చి సభ్యుల నివాళి

**చొప్పదండి, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):**



కాశ్మీర్ పెహల్గామ్ మృతులకు చొప్పదండి హోలీ షాలోమ్ చర్చి సభ్యులు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చర్చి బిషప్ డాక్టర్ గుండేటి శాంతి కుమార్ మాట్లాడుతూ టెర్రరిస్టులు 29 మంది భారతీయులను చంపడం దుర్మార్గమని ఖండించారు. మృతులకు కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తూ ప్రార్థనలు చేశారు.

# యశోదలో విజయవంతమైన కాంప్లెక్స్ కరోనరీ స్టెంటింగ్ చికిత్స విజయవంతం

### ఇంటర్వెన్షనల్ కార్డియాలజీలో సాంకేతికత పురోగమించింది

### డాక్టర్. జగదీష్ మాదిరెడ్డి నేతృత్వంలో అత్యాధుΣక చికిత్స




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి)**
కరీంనగర్ జిల్లాకేంద్రంలో విజయ వృద్ధాప్యం దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతన్న నేపథ్యంలో ఆమెకు గుండె సమస్య రావడంతో బ్కెపాస్ సర్జరీ చేయడం హైరిస్కతో కూడుకోవడం వల్ల యశోద హాస్పిటల్ సోమాజిగూడలో అత్యాధుΣక కాంప్లెక్స్ కరోనరీ స్టెంటింగ్ ద్వారా విజయవంతంగా చికిత్స అందించినట్లు యశోధ హస్పిటల్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ వైద్యులు డాక్టర్.జగదీస్ మాదిరెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోనీ యశోద హాస్పిటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వృద్ధ మహిళకు తీవ్రమైన కాల్సిఫైడ్ కరోనరీ ఆర్టరీ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ కావడంతో తను సంక్లిష్టమైన గుండె గాయాల్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆధునికమైన వైద్య పరికరాల్కెన ఆర్బిటల్ అథెరెక్టమీ ,ఆప్టికల్ కోహరెన్స్ టోమోగ్రఫీ (ఓసిటీ)లను ఉపయోగించినట్లు తెలిపారు. ఇంటర్వెన్షనల్ కార్డియాలజీలో సాంకేతికత పురోగమిస్తూ, అనేక మందికి జీవితాంతం ఆశను కలిగిస్తోందాని తెలిపారు. సమగ్రమైన సాంకేతిక పరిజ్ఞానం, న్కెపుణ్యంతో అత్యంత క్లిష్టమైన గుండె సంబంధిత సమస్యలకు కూడా సమర్థవంతమైన పరిష్కారాన్నీ అందించగలుగుతున్నామరు. పేర్కొన్నారు.హైరిస్క్ కార్డియాక్ కేసుల చికిత్సలో యశోద హాస్పిటల్ కీలక పాత్ర పోషిస్తోందΣ వైద్యవర్గాలు తెలిపాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం నలుమూలల నుండి హైరిస్క్ రోగులు ఈ ఆసుపత్రి ఆశ్రయిస్తున్నట్లు చెప్పారు. ప్రజలలో హృదయ సంబంధిత వ్యాధులపై అవగాహన పెంపొందించడాΣకి భాగంగా ప్రతి నెల కరీంనగర్‌ను సందర్శిస్తూ, గుండె ఆరోగ్యాΣకి సంబంధించిన ఓపి సేవలు అందిస్తున్నాట్లు తెలిపారు. ముందస్తు స్కానింగ్ సకాలంలో జోక్యం వల్ల తీవ్రమైన సమస్యలను ముందే గుర్తించి, పెద్ద శస్త్రచికిత్సలను వారించవచ్చన్నారు. అనంతరం పేషంట్ విజయ మాట్లాడుతూ వయసు పై బడడంతో దీర్ధకాలిక ఉపిరితిత్తులతో భాదపడుతున్న గుండె సమస్య తలెత్తడంతో యశోద హస్పిటల్ వైద్యులు డాక్టర.జగదీష్‌ను సంప్రదించగా తనకΣ చక్కΣ చికిత్స అందించడంతో ఆరోగ్యంగా ఉన్నాను, డాక్టర్, యశోద యాజమాన్యాΣకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో యశోద హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో డిఎస్పీ విచారణ

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి).**
రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో బహిరంగ విచారణ చేపట్టారు. వారం రోజుల క్రితం బొప్పాపూర్ గ్రామానికి చెందిన గడ్డి నరేందర్ పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో మరణించిన విషయం తెలిసిందే... పోలీసులు నిందితుల పైన 108,ఆర్/డబ్ల్యు 3(5) బీఎన్ఎస్ సెక్షన్ల కింద నమోదు చేయగా నేషనల్ అట్రాసిటీ ప్రివెన్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్ గారు బాధితుల పక్షాన నిలబడి బి.ఎన్.ఎస్ సెక్షన్లతోపాటు నిందితురాలు బిపేట రేష్మ - ముస్లిం (సంజన) యాదవ కులానికి మనోజ్ ను రెండో వివాహం చేసుకుంది. కావున ఎస్సీ అట్రాసిటీస్ సెక్షన్ 3 (2)(వీ) క్రింద కేసు నమోదు చేయాలని మీడియా పరంగా మరియు పోలీసులకు చరవాణి ద్వారా డిమాండ్ చేస్తూ ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం గురించి వివరించారు. వెంటనే పోలీసులు కేసులోని సెక్షన్లను ఆల్టేషన్ చేస్తూ నిరుతులపైన బిఎన్ఎస్ సెక్షన్లతో పాటు ఎస్సి/ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేసి నేడు డిఎస్పి గడ్డి నరేందర్ స్వగృహానికి చేరుకొని కుటుంబ సభ్యులను బహిరంగంగా విచారించి, నరేందర్ పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న స్థలానికి వెళ్లి విచారించారు, విచారణలో భాగంగా రెండవ ప్రధాన



నిందితుడైన బి పేట మనోజ్ పేరును కూడా కేసులో విచారణ చేసి చేయాలని బాధితుల పక్షాన కోరడంతో డిఎస్పి గారు స్థానిక ఎస్బిఐ కూడా జాబితాలో చేర్చాలని ఆదేశించారు. ఈ కేసులలో నిందితులైన వారందరు పరారీలో ఉన్నారని వారిని వెంటనే అదుపులోకి తీసుకొని తమ కుటుంబానికి న్యాయం చేకూరాలని తెలిపారు. దాంతోపాటు నిరుపేద ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన బాధితులకు ఎస్సీ ఎస్టీ చట్టం కి అనుగుణంగా అందాల్సిన ఉపశమనం పునరావసం వెంటనే అందించేందుకు చర్యలను చేపట్టాలని కోరారు.

# ఆరోగ్యశాఖ మంత్రి దామోదర నరసింహను కలిసిన ఆయుష్ వైద్య సంఘం

### సమస్యలు పరిష్కరించాలని వినతి

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి)**
తెలంగాణ ఎన్ ఆర్ హెచ్ ఎమ్ ఆయుష్ వైద్యుల సంఘం బాధ్యులు ఆదివారం రోజున ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని కలిసి , సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా మూడు అంశాలను పరిష్కరించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఆయుష్ మెడికల్ ఆఫీసర్ రిక్రూట్మెంట్ లో



మిగిలిన పోస్టులను కూడా కలపి రిక్రూట్మెంట్ త్వరగా పూర్తి చేయాలని,గత పన్నెండు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు వీలైనంత త్వరగా నోటిఫికేషన్ ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనంఅందించాలనివినతిపత్రంలో కోరారు. దీనిపై ఆరోగ్య శాఖమంత్రి గారు సానుకూలంగా స్పందించి , దశలవారీగా సమస్యలు పరిష్కరిద్దామని ఆయుష్ సంఘానికి తెలియజేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రికి ఆయుష్ సంఘ బాధ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఆయుష్ అసోసియేషన్ అధ్యక్షులు డా.క్రాంతి కుమార్ , ఉపాధ్యక్షులు డా.రాజమోహన్ , డా.వెంకట స్వామి , ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.ప్రభాకర్ , డా. శాంత కుమార్ , డా.రాజేందర్ , డా. సబిత , డా. భార్గవి, డా.మృదుల, డా.హర్ష తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు భారీగా ఎమ్మెల్యే గంగుల సైన్యం

**కరీంనగర్ నుంచి 200 బస్సులలో బిఆర్ఎస్ శ్రేణులు**

**బస్సుపై నిల్చొని జోష్ నింపిన గంగుల కమలాకర్**




**కరీంనగర్ రూరల్,ఏప్రిల్ 27,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ నియోజకవర్గం నుండి వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు వరంగల్ లోని ఎల్కతుర్తిలో ఆదివారం జరిగే బీఆర్ఎస్ రజోత్సవ బహిరంగ సభకు తరలి వెళ్లారు, మాజీమంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు,నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ తో కలిసి చింతకుంటలోని జిల్లా పార్టీ కార్యాలయంలో,బొమ్మకల్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి రజతోత్సవ సభకు 200 బస్సులలో భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు, బస్సు పై కూర్చుని ఎమ్మెల్యే గంగుల బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ పండుగ వాతావరనంలాగా సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నామని తెలిపారు,ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని తెలంగాణ ఇంటి పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, కరీంనగర్ నియోజకవర్గం నుండి సుమారు 200 బస్సులలో ప్రజలు జాతర లాగా సభకు తరలివస్తున్నారని అన్నారు.ఈ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి బీఆర్ఎస్ శ్రేణులంతా పెద్ద ఎత్తున తరలిరానున్నారని తెలిపారు,ఎన్నడూ లేనివిధంగా బీఆర్ఎస్ పార్టీ చరిత్రలోనే లక్షల మందితో ఈ సభ నిర్వహించబోతున్నదని పేర్కొన్నారు,

# ఘనంగా చాణక్య డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

**- ఉన్నత లక్ష్యాలను అధిరోహించేలా చదవాలి**

**- అపర చాణక్యులుగా ఎదగాలి - కరస్పాండెంట్ దబ్బట విజయ - రవీందర్**

**జమ్మికుంట, ఏప్రిల్27 (ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట పట్టణంలోని ఓ పంక్షన్ హాల్ లో చాణక్య డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల కరస్పాండెంట్ దబ్బట విజయ – రవీందర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. లక్ష్యం సాధించేవరకు ఎంత కష్టాన్నైనా భరించి సాధించాలన్నారు. అలా అనుకున్నది సాధించినప్పుడే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకువచ్చిన వారవుతారన్నారు.. అనంతరం కళాశాల డైరెక్టర్లు డైరెక్టర్లు ప్రభాకర్,శ్రీనివాస్,విజేందర్ రెడ్డి, చిరంజీవి,శివ మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును చదువుతో చక్కగా తీర్చిదిద్దుకోవాలని చదువు చెప్పిన లెక్చర్లకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చెడు అలవాట్లకు బానిసలు కాకూడదని వచ్చే వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాలని కోరారు..విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని




సూచించారు...అనంతరం ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో పాటు నృత్యాలు చేసి ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నారు.శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన సెమిస్టర్ ఫలితాలలో యూనివర్సిటీ స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను షిల్డ్ లతో అభినందించారు..ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బట విజయ– రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్,శ్రీనివాస్,విజేందర్ రెడ్డి, చిరంజీవి,శివ,కళాశాల ప్రిన్సిపల్ వంశీకృష్ణ ,అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు..

# అలరించిన 1999, 2000 వ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సుల్తానాబాద్, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):**
ఆదివారం స్థానిక నీరుకుల్లరోడ్డులో గల ఎస్ఆర్ ఏసి ఫంక్షన్ హాల్లో జరిగిన 1999, 2000 సుల్తానాబాద్,జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. 25 సంవత్సరాల పాత జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం, తిరిగి కలుసుకొని ఒకే వేదికపై అందరి సంతోషాలను పంచుకోవడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థుల ఉపాధ్యాయులు స్పష్టం చేశారు. 25 సంవత్సరాల క్రితం సుల్తానాబాద్ జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్లో పదో తరగతి జ్ఞాపకాలు అప్పటి దివంగత ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ ను ఆదర్శంగా తీసుకొని వేదిక మీదుగా పలు ప్రసంగాలు చేసి సుదర్శన్ కృషిని కొనియాడారు. జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ కు మంచి పేరు ప్రఖ్యాతులను తీసుకువచ్చిన సుదర్శన్ ఆశయ సాధన కోసం పూర్వ విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. తాము ఏ స్థాయిలో ఉన్న తమ పూర్వ విద్యార్థుల సాధకబాదకాలలో బాధ్యతగా కుటుంబ సభ్యులు లాగా తీసుకొని ఆపదలో ఇలాగే కలిసి మెలిసి ఉండాలని పలువురు ప్రసంగించారు. ఇదే వేదిక మీదుగా పలువురు ప్రసంగిస్తూ ఇదే స్ఫూర్తితో వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ మంచి చెడులలో భాగస్వామ్యం పెంచుకోవాలని సూచించారు. పూర్వ విద్యార్థులతో పాటు చదువు లు నేర్పిన గురువులు తమ యొక్క స్థితిగతులతోపాటు తమ యొక్క స్థితిని పరిచయం ద్వారా అందరితో పాలుపంచుకున్నారు. పలువురు మహిళా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం తమ తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకోవడానికి దాదాపు 65 మందిని ఒకే వేదికపై తీసుకువచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గురువులను సాంప్రదాయ బద్ధంగా పూలమాలలతో గౌరవించి శాలువా మెమొంటోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో 1999, 2000 పూర్వ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులు వెంకట్ స్వామి కిషోర్ సంపత్ భగీరథ ఎండి జావిద్ శ్రీనివాస్ సతీష్ మహేందర్ తో పాటు పూర్వ విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా రక్తదానం

**చొప్పదండి, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):**



భారత రాష్ట్ర సమితి 25 సంవత్సరాలు పూర్తిచేసుకుని ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చొప్పదండి బి ఆర్ఎస్ నియోజకవర్గం యువజన విభాగం ఇంచార్జ్ బంధరపు అజయ్ కుమార్ గౌడ్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బి ఆర్ఎస్ అంటే ఇంటి పార్టీగా ప్రజలు భావిస్తారని, భవిష్యత్తులో ముఖ్యమంత్రిగా కెసిఆర్ ను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు నిజమైన పేదవాడికి అందాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా యూత్ అధ్యక్షులు కుమారస్వామి**

**చొప్పదండి, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):**



ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస్ పథకాలు ఏబిసిడి వర్గీకరణ ప్రకారం దరిద్ర రేఖ కు దిగువ ఉన్న నిరుపేదలకె వర్తింపజేయాలని జిల్లా ఎమ్మార్పీఎస్ యూత్ అధ్యక్షుడు దీకొండ కుమారస్వామి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. అత్యధిక నిరుపేదలైన మాదిగలకు ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పథకాల అమలులో అవకతవకలు జరుగుతున్నాయని, అసలైన పేదలకు దక్కడం లేదని విమర్శించారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ప్రభుత్వ అధికారులను సస్పెండ్ చేయాలన్నారు.నిరుపేదలైన మాదిగలకు ఈ పథకాల్లో అవకాశం దక్కేలా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవ తీసుకోవాలని కోరారు.

# క్యాన్సర్ బాధితుడు బత్తిని మహేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**సుల్తానాబాద్ ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)**



సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన క్యాన్సర్ బాధితుడు బత్తిని మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, నిరుపేద కుటుంబం కాగా బత్తిని మహేష్ కుటుం బం బజారున పడకూడద న్నలక్ష్యంతో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు 85,86 పదవతర గతి చదివిన పూర్వ విద్యా ర్థులు తమ ఔదార్యాన్ని చాటి చెప్పి, బత్తిని మహేష్ కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయంగా 25 వేల రూపా యల ఫిక్స్ డిపాజిట్ బాండును అందజేశారు. ఈ కార్యక్రమంలో మంద శ్రీనివాస్ గౌడ్,కొమురవెల్లి భాస్కర్, ఎండిఆలీమహమ్మద్,నారాయణ బాబు,పల్ల శ్రీనివాస్, ఏకశిల,ఓల్లాల రాజు తది తరులు పాల్గొన్నారు.

# కారును ఢీకొన్న బైకు

**రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వలస కార్మికుల మృతి**

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న కారును ఢీకొని ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు.. మృతులు ఆంధ్రప్రదేశ్ కు చెందినవారుగా పోలీసులు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రకు చెందిన వలస కార్మికుడు శివ మేస్త్రి కుమారుడు మరో వ్యక్తితో కలిసి ఎల్లారెడ్డిపేట నుండి సిరిసిల్ల వెళుతుండగా ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాలను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.. తాపీ పని చేసుకుని జీవనం సాగించే ఇద్దరు ఒకేసారి మృతి చెందడంతో అటు ఆంధ్రాలో ఇటు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. మృతుని తండ్రి శివ ఇటీవలే ఆంధ్రకు వెళ్లినట్లు పోలీసులు పేర్కొన్నారు గటనపై దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రమకాంత్ తెలిపారు.

### భారత ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి మండల నాయకులు

కొనరావుపేట:ఏప్రిల్.27(ప్రజాజ్యోతి)



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ ఆధ్వర్యంలో మనకి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచన విధానం మనసులో మాట జనాలకు అర్థమయ్యేలా చెప్పే ఈ కార్యక్రమం 121 వ ఎపిసోడ్ కొనరావుపేట మండలం అజ్మీర తండాలో వీక్షించడం జరిగింది దేశంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి గురించి అలాగే మొన్న జరిగినటువంటి కాశ్మీర్ సంఘటన గురించి ప్రధానమంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు ఇ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొనరావుపేట మండల ఇంచార్జ్ కోలా కృష్ణస్వామి మండల ఉపాధ్యక్షులు ఎద్ల సుధాకర్ అన్న బోయిని అభిషేక్ మాజీ సర్పంచ్ ప్రవీణ్ అజ్మీర తండా బూత్ అధ్యక్షులు వినోద్ లకావత్ దేవేందర్ ల నియామకం జరిగింది

### వడదెబ్బ తగిలి గుర్తు తెలియని వ్యక్తి మృతి

చొప్పదండి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):



చొప్పదండి పట్టణంలోని జ్యోతి నగర్ వేబ్రిడ్జ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి వడదెబ్బ తగిలి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గత శుక్రవారం వడదెబ్బ తగిలి స్పృహ తప్పి పడిపోయి ఉండగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు 108 వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే సెల్ నెంబర్ 8712670766 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

### జై సంవిధాన్ యాత్రకు ఏఐసీసీ కార్యదర్శి రాక

చొప్పదండి, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):

చొప్పదండిలో సోమవారం ఉదయం 8 గంటలకు జరిగే జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు ముఖ్య అతిథిగా ఏ ఐ సి సి కార్యదర్శి, మాజీ ఎంపి విశ్వనాథన్, శాసన సభ్యులు మేడిపల్లి సత్యం హాజరు అవుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు క్యాంప్ కార్యాలయంకు హాజరు కాగలరని కోరారు.

### మినీ డోర్ యూనియన్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



చొప్పదండి, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):

భారత్ మినిడోర్ యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో చొప్పదండి యూనియన్ అధ్యక్షుడు పాలూరి ప్రసాద్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ గౌరవ అధ్యక్షులు చొక్కల లక్ష్మణ్, కోశాధికారి లంక రవి,ప్రధాన కార్యదర్శి పోగుల రమేష్, ఏ గొల్లపు రాజకుమార్, కొక్కుల కుమార్, చొక్కల రమేష్, అజయ్, ఎండి జాంగిర్,రవి, మన్మోహన్, సభ్యులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**హాజరైన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు**



కొనరావుపేట:ఏప్రిల్.27(ప్రజా జ్యోతి)

మండలం లోని సుద్దాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులు ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా 2004 - 05 బ్యాచ్ విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయురాలు అందరిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆహ్వానించి ఆత్మీయంగా కలుసుకున్నారు. విద్యార్థులు మాట్లాడుతూ.. సమాజం లో ఉపాధ్యాయుల ఘనత చాలా గొప్పదంటు, గుర్తు చేశారు గురువుల గొప్పతనం తెలియజేస్తూ ఎస్ ఎస్ సి విద్యార్థుల కలయిక ఒక పండగ వాతావరణంలా ఉందని ముచ్చటించుకుంటూ పాత విషయాలను ఒకరినొకరు గుర్తు చేసుకున్నారు. గురువు అంటే మన మనసులో ఉండే మూఢనమ్మకాలను, భయాలను తొలగించి అభ్యుదయం వైపు నడిపించే ఒక సైంటిస్ట్ అని, అజ్ఞానంతో అడుగులు వేసి పాఠశాల వాతావరణంలో కూర్చుంటే జ్ఞానంతో ప్రపంచానికి పరిచయం చేసేది గురువులని అన్నారు. అలాంటి గురువులను ప్రతి ఒక్కరిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అన్నారు ఇలాంటి ఉపాధ్యాయులతో గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. అప్పటి రోజుల్లో చదువుతో పాటు సంస్కారం నేర్చుకొనే వాళ్ళమని, నేటి రోజుల్లో అది కరువు అవుతుందని తెలిపారు. ఈ పాఠశాల లో చదువుకున్న వారు ప్రభుత్వ రంగాల్లో, ప్రైవేట్ రంగాల్లో, రాజకీయ రంగాల్లో రానిస్తున్నరని గుర్తు చేశారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఉందని పిలవగానే వినయ, విధేయత తో వచ్చినటువంటి ఉపాధ్యాయులందరికీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.. గురువులకు ఘన సన్మానం



రామగిరి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :

కమాన్ పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2007-08 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం పాఠశాలను సందర్శించిన పూర్వ విద్యార్థులు, తమ విద్యార్థి దశ జ్ఞాపకాలను పునఃస్మరించుకున్నారు. తరగతి గదుల్లో గడిపిన మధురస్మృతులను తిరిగి తలుచుకుంటూ ఆనందమంతం కాలక్షేపం చేశారు. తర్వాత పిల్లిపల్లెలోని కేఎన్ ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులను అందించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుడు పద్మనాభం, మృతిచెందిన స్నేహితుడు పెంద్యాల శ్రీనివాస్ లకు స్మరణార్థంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేయడంతో పాటు పూర్వ విద్యార్థులు తమ అభిరుచులు, విజయాలను పంచుకున్నారు. ముగింపులో, మళ్లీ తరచూ ఇలాంటి సమావేశాలు నిర్వహించుకోవాలని నిర్ణయించారు.

## సుల్తానాబాద్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**42 యేళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు.**

సుల్తానాబాద్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)



సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1982 - 83 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం సుల్తానాబాద్ మండలం నరసయ్య పల్లె గ్రామ శివారులోని విజయ గార్డెన్స్ లో వైభవోపేతంగా జరిగింది. అప్పటి గురువులు శ్రీ కె.సాంబయ్య, శ్రీ బీ .రఘు, శ్రీ బి. రామచంద్ర రెడ్డి, శ్రీ ఆర్. వెంకటేశ్వర్లు లు ముఖ్యఅతిథిలు గా హాజరై ఆశీస్సులు అందజేశారు. అన్ని బంధాల కంటే స్నేహబంధం మే గొప్పదని అన్నారు. ప్రస్తుతం వైజ్ఞానికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నప్ప టికీ. మానవ సంబంధాల మనుగడ ప్రమాదం అంచున పయనిస్తోందన్నారు. మానవ సంబంధాలను పెంపొందిం చుకోవాల్సిన అవసరం ఉందని గురువులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ ఛైర్మన్ కడారి అశోక్ రావు, నిర్వహణ కమిటీ అధ్యక్షుడు మిన్హాజ్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి టీ.కే. శ్రీనివాస్, కోశాధికారి పురం హరికిషన్, ఉపాధ్యక్షులు రమాదేవి, సామల హరికృష్ణ, వల్స నీలయ్య, దేవయ్య, మధుసూ దన్ రెడ్డి, అంజమ్మ, మల్లేశం, కే మల్లయ్య, కే .రాజయ్య, కే. శ్రీనివాస్, కే . శంకరయ్య,రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సన్మానించడం జరిగింది. అమరులైన పూర్వ విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటించారు. పూర్వ విద్యార్థులను జ్ఞాపికలతో సన్మానించారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిన మండల నాయకులు

కోనరావుపేట:ఏప్రిల్.27(ప్రజా జ్యోతి)

వరంగల్ ఎలుకతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రథోత్సవ సభకు మండలంలోని బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో బయలుదేరారు అలాగే టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామాలలో ప్రధాన కూడలి వద్ద టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు నీళ్ల నిధులు నియామకాల్లోనే కాకుండా తెలంగాణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో తీవ్ర అన్యాయం జరుగుతుందన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేసి ఎన్నో ఉద్యమాలను చేపట్టి తెలంగాణ రాష్ట్ర%శీ% సాధించిన ఘనత కేసిఆర్ గారిది అని అన్నారు రాబోయే రెండేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని తెలిపారు ఇందులో ప్యాక్స్ డైరెక్టర్ పొట్లపల్లి సత్యనారాయణ రావు మాజీ ఉపసర్పంచ్ పొన్నం పరుశు రాములు సిద్ధం శెట్టి శ్రీనివాస్ గుప్తా నాగుల రాజు మాజీ ఉపసర్పంచ్ జిన్నా అనిల్ నందగిరి భూమేష్ గౌడ్ వంగాల శ్రీనివాస్ జాగిరి కిరణ్ గౌడ్ ఎండి రహీం జె సాయి చందు ఆనందం ఎనగంటి కిషన్ సిహెచ్ అనిల్ జున్ను శ్రీకాంత్ శనిగర పరశురాములు తదితరులు ఉన్నారు



# భూస్వాముల నిరంకుషత్వానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు జోగన్న

## ప్రజా సంఘాల నాయకులు ముడిమడుగుల మల్లన్న, శ్రీపతి గోపాల్ లు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఏప్రిల్ 26:** దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ చీమల నర్సన్న ఏ జోగన్న గత సంవత్సరం ఏప్రిల్ మాసం ఛత్తీస్ ఘడ్ లో బూటకపు ఎన్ కౌంటర్ లో అమరత్వం చెంది సంవత్సరం గడిచిన సందర్భంగా స్వగ్రామం పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం జయ్యారం లో అక్క నంది రాజక్క, అల్లుడు నారాయణ - సునీత, కోడలు లక్ష్మి - నర్సయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, జయ్యారం గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో సంస్మరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ సీపెల్లి రాజేశం అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్,ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న లు మాట్లాడుతూ 1978లో ప్రస్తుత పెద్దపల్లి జిల్లా రాఘనేడు భూస్వాములను 'సార్లు' (మల్లోజుల కోటేశ్వర్లు) అపహరించి రైతాంగ డిమాండ్లపై ప్రభుత్వంతో చర్చలు జరిపారని అలాగే సింగరేణి లో వేతనాలు పెంపుదల మిగితా ప్రాంతాలలో దొరలు, భూస్వాముల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కామ్రేడ్ బయ్యపు దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహించారని తెలిపారు. ఆ ఉద్యమాల స్ఫూర్తి వెల్లువలో కామ్రేడ్ నర్సన్న పూర్తి కాలం విప్లవోద్యమంలోకి వెళ్లాడని, అప్పటి నుండి 40 సంవత్సరాలు తను నమ్మిన సిద్ధాంతం సమసమాజ నిర్మాణం కోసం పోరాటాలు సాగించడని అన్నారు. రాజ్యం బూటకపు ఎన్ కౌంటర్ లో హత్య చేసిందని చివరి వరకు శత్రువుతో పోరాడుతూ తన ఆయుధాన్ని సహచరులకు ఇచ్చి అమరుడు అయ్యాడని అలాంటి నిబద్ధత కలిగిన వీరుని మరణం ప్రజలకు, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా దండకారణ్యంలో,ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని, ఏజెన్సీ ప్రాంతాలలో సైనిక క్యాంపులను ఎత్తివేయాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్ట్ పార్టీ తాత్కాలికంగా యుద్ధ విరమణ పాటించి శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో విప్లవ రచయితల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్ పాలకుర్తి మండల మాజీ ఎంపీపీ గంగదారి రమేష్ తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం రాజమల్లయ్య తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజన్న, సమతా సైనిక్ దళ్ నాయకులు దుర్గం నగేష్, ముడిమడుగుల సురేష్, గూడూరు లవణ్ కుమార్, ఈదునూరి మల్లేష్ పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారా వినోద్ దళిత లీబరేషన్ ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ రామిళ్ల బాపు సిపిఐఎంల్ ప్రజా పంథా జిల్లా నాయకులు ఎల్. భీమన్న ప్రజా సంఘాల నాయకులు పానగంటి సత్తన్న, యాదన్న,సుధాకర్, స్వామి పాల్గొన్నారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ఆదివారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పల్లకి సేవ

**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్27, ప్రజజ్యోతి**

జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల భావి, చింతకుంట చెరువు సమీపంలో గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఆదివారం అమావాస్య రావడం మూలంగా ఆలయంలో ఘనంగా పల్లకి సేవలు నిర్వహించారు వివరాల్లోకి వెళ్లితే సూర్యనారాయణుడికి ప్రీతి పాత్రమైన రోజు ఆదివారం అదే తెలుగులో భానువారం ఈ మాసంలో ఆదివారం రోజున అమావాస్య రావడం విశేషం అని తెలిపారు. ఆదివారం రోజు అమావాస్య తిథి ఉన్నట్లయితే ఆ తిథి ని అమా భాను యోగం అని పిలుస్తారు. జాతక చక్రం లోని రవి గ్రహా దోష నివారణ పూజలు చేసుకోవడానికి ఈ రోజు అత్యంత అనుకూలం. ఈ రోజున ఎవరయితే సూర్యునికి 3 దోసిట్లా నీరు చూపించి అర్ఘ్యం ఇస్తారో వారికి సూర్య భగవానుడు సంపూర్ణ ఆరోగ్యం తేజస్సు, యశస్సు, విద్య, బుద్ధి ప్రకాశత్వం ప్రసాదించును అని తెలిపారు. అమా భాను యోగం ఆదివారం నాడు ఏ మాసంలో అయిన అమావాస్య తిథి ఉన్నట్లయితే చాలా దివ్యమైన రోజు గా పరిగణిస్తారు ఈరోజు సూర్యునికి సంబంధించిన పర్వదినం. ఈ రోజు గొప్ప యోగవంతమైనదిగా భావిస్తారు ఈ రోజు చేసే స్నానం, దానం, జపం, హోమం లక్ష రెట్ల ఫలితం ఇస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ రోజున గోధుమ రవ్వ పంచదార కలిపిన ప్రసాదం నివేదన చేసిన ద్వాదశ అధిత్యులుని పూజించిన పలితం కలుగును అని భక్తులకు తెలిపారు. సూర్య భగవానుడు నవగ్రహాలకు అధిపతి ఆయన సూర్యుడు అనుగ్రహం ఉంటే ఎవరికైనా అసాధ్యమైనది అంటూ ఏదీ ఉండదు సుర్యారాధనతో విద్యా, వ్యాపారాభివృద్ధి



జరుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది. అవివాహితులకు వివాహమవుతుంది. సంతానం కలుగుతుంది. మనఃశ్శాంతి లభిస్తుంది అని అన్నారు. ఆమిషం మధుపానం చ యః కరోతి రవేర్దినే సప్త జన్మ భవేద్రోగీ జన్మ కర్మ దరిద్రతా స్త్రీ తైల మధు మాంసాని హస్త్యజేత్తు రవేర్ధినే న వ్యాధి శోక దారిద్ర్యం సూర్య లోకం సగచ్ఛతి. ఈ రోజున సూర్య నారాయణ ను పూజిస్తే సకల శుభాలు కలుగుతాయి అని విచ్చేసినటువంటి భక్తులకు వివరించారు ఈ ఆదివారం అమావాస్య యింతంటి పర్వదినం పురస్కరించుకొని సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం, ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమములలో భక్తులతో పాటు ఫౌండర్ %డ%ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రేటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మకర్త భారతాల రాజసాగర శ్రీధర్, కోట రమేష్, నాగేశ్వర్, సత్యనారయణ. మల్లారెడ్డి, వెంకటేశ్వర రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన అండర్-17 క్రికెట్ పోటీలు

**కొడిమ్యాల,ఏప్రిల్ 27,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని జెడ్పి హైస్కూల్ గ్రౌండ్లో కొడిమ్యాల క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఐదు రోజులుగా కొనసాగుతున్న బాలుర అండర్-17 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఫైనల్లో నాచుపల్లి టీం,కొడిమ్యాల జియో టీం జట్లు తలపడ్డాయి. ఇందులో కొడిమ్యాల జియో టీం జట్టు విజేతగా నిలిచింది. విజేత జట్టుకు రూ. 3వేల నగదు కప్,రన్నర్ జట్టుకు రూ. 2 వేల నగదు కప్ నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం నర్సయ్య,లక్ష్మణాచారి, కృష్ణంరాజు, ఆర్గనైజర్స్ ఎర్రోజు మోహన చారి,రాపర్తి లక్ష్మణ్,సామ సురేందర్ రెడ్డి,డేవిడ్ సన్,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు

**వీర్నపల్లి ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాష్టకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లో భాగముగా ఎస్సీ కార్పొరేషన్ దరఖాస్తు దారులకు తేది.28 .04.2025 రోజున అనగా సోమవారం ఉ.10.30గం.లకు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని యం.పి.డి.ఓ, అబ్దుల్ వాజిద్ తెలియడం జరిగింది.

# వేంకటేశ్వర స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా సామూహిక సౌందర్యలహరి పారాయణం

**జగిత్యాల టౌన్, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణం నిజామాబాద్ రోడ్ లో స్థానిక గుట్ట రాజేశ్వర స్వామి దేవస్థానం రోడ్ లో గత రెండు వారాల క్రితం ప్రముఖ జ్యోతిష వాస్తు,పౌరాణిక, వేద, పండితులు,అభినవ సుఖ,పురాణ వాచస్పతి,శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక మనవడు నంబి వాసుదేవా ఆచార్య చే ప్రాణ ప్రతిష్ట జరిగిన పద్మావతి,గోదా, సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ఆదివారం అమా భాను అమావాస్యను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సౌందర్యలహరి టీం నిర్వాహకులు గంప రజిని, నార్ల రజిని,పాత రాధ,వారి బృందం ఆధ్వర్యంలో వందలాది మంది మహిళలు, సామూహిక సౌందర్యలహరి పారాయణం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు తరువాత భక్తులందరికీ అన్న ప్రసాదం వితరనను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. మహిళలు భక్తి పాటల తో కోలాటాలతో, కేరింతలతో, అలరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు యాంసాని మహేష్, సుజాత దంపతులు సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, ఆలయ ట్రస్ట్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు,తోటి మిత్రులతో జ్ఞాపకాలు గుర్తు చేసుకోవడం హర్షనియం

**-కరస్పాండెంట్ యస్ రామకిష్టయ్య**




**ధర్మపురి (ఏప్రిల్ 27)ప్రజా జ్యోతి :**

ధర్మపురి పట్టణంలోని చైతన్య భారతి విద్యానికేతన్ హై స్కూల్ ఎస్ ఎస్ సి 2005-2006 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం రోజున పాఠశాలలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి 2005- 2006 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు, వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులు హాజరై పాఠశాలతో, తోటి మిత్రులు మరియు ఉపాధ్యాయులతో ఉత్సాహం గా గడపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అదితి గా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ సంగనబట్ల రామకిష్టయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఎంత ఉన్నత స్థానాల్లో ఉన్న ఇట్టి కార్యక్రమానికి విచ్చేసి ఉపాధ్యాయులు, తోటి మిత్రులతో పాఠశాల తో వారికి ఉన్న తీపి జ్ఞాపకాలు మధుర క్షణాలను గుర్తు చేసుకోవడం హర్షించదగ్గ విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వొజ్జల శ్రీకాంత్,చాడ వంశీ, జొన్నల నవీన్,బొజ్జ సతీష్, ఫణిబుషన్, నీరజ,యమున , నాగరాణి, లక్ష్మీ,మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు, ఇట్టి పూర్వపు విద్యార్థులు వివిధ ఉద్యోగాల్లో అనగా సాఫ్ట్వేర్ రంగాలలో, బ్యాంక్ మేనేజర్లుగా మరియు పోలీసు శాఖల్లో స్థిరపడినారు వారు అందరు కూడ తమకు మంచి క్రమశిక్షణతో చదువు నేర్పిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయులకు (అధ్యాపక బృందానికి) మరియు పాఠశాల హెడ్ మాస్టర్ గారికి కృతజ్ఞతాభి వందనములు తెలియజేసినారు.

## అత్యంత వైభవంగా స్వామివారి రుద్ర -లక్ష్మీ సూక్త పారాయణము



**ధర్మపురి(ఏప్రిల్ 27)ప్రజా జ్యోతి :**
ఆదివారం రోజు జగిత్యాల జిల్లా ధర్మపురి స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి వారి సంకల్పం మేరకు స్థానిక వేద పండితులు బ్రాహ్మణోత్తములచే రుద్ర పారాయణము, లక్ష్మీ సూక్త పారాయణము శ్రీ స్వామివారి కళావేదిక పైన అత్యంత వైభవంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో స్థానిక వేద పండితులు, దేవస్థాన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ జక్కు రవీందర్, సభ్యులు,దేవస్థానం సూపరిండెంట్ కిరణ్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేటి ప్రజా వాణి రద్దు

**జగిత్యాల టౌన్, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి**
జగిత్యాల జిల్లాలోని జగిత్యాల కలెక్టరేట్ లో సోమవారం రోజున (28.04.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆదేశముల ప్రకారం భూ భారతి అవగాహన సదస్సులు జగిత్యాల జిల్లాలోని అన్ని మండలములో నిర్వహిస్తున్నందున అధికారులు భూ భారతి అవగాహన సదస్సులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## భవానినగర్ రెసిడెంట్ వెలిఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు

### -ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శి , కోశాధికారి, కార్యవర్గ సబ్యులు



**జగిత్యాల టౌన్ ,ఏప్రిల్ 27 ,ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ రోడ్ లో గల భవానీనగర్ లో ఆదివారం నిర్వహించారు ఈ ఎన్నికలను భవాని నగర్ సంఘ భవనంలో నిర్వహించగా ఈ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి ఈ ఏకగ్రీవ ఎన్నికైనా వారిలో ఎడ్ల సురేష్ అధ్యక్షులుగా, అన్నమనేని భూపతి రావు ప్రధాన కార్యదర్శి గా, ఎంగ్రి కాయల కృష్ణ సాగర్ కోశాధికారి గా నియమితులయ్యారు ఈ ఎన్నికల కార్యక్రమాన్నిఎన్నికల నిర్వహణ కమిటీ బుదారపు హనుమాన్ సాగర్, తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, మానుపటి గంగాధర్, నల్ల నారాయణ రెడ్డి నిర్వహించారు నూతనంగా ఏకగ్రీవంగా ఏన్నికైన వారికి పాత వారు కొత్త వారికి స్వాగతం పలుకుతూ సన్మానించారు ఈ నూతనంగా ఎన్నికైన వారికి పాత అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారిమరియు కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు అభినందనలు తెలిపారు.



## గోల్డెన్ విజేన్ మోడల్ స్కూల్లో ప్రతిభ వేడుకలు





**జగిత్యాల రూరల్,ఏప్రిల్27 ,ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణంలోని మోతే గ్రామ శివారులోని చిలుక వాడ లో గల గోల్డెన్ విజన్ మోడల్ స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు 2024- 25 విద్యా సంవత్సరం రిజల్ట్స్ అందజేశారు . ఈ సందర్భంగా పాఠశాల ముగింపు వేడుకల్లో భాగంగా పిల్లలచే నిపుణుల ముందు విన్యాసాలు ప్రదర్శించారు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మేమేంటోలు, బహుమతులు ప్రదానం చేశారు గెలుపొందిన విద్యార్థులను కరస్పాండెంట్ తాటిపాముల శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్య నేర్పిన గురువులను తల్లిదండ్రులను ప్రతి ఒక్కరుని , చిన్నలు పెద్దలని, వారి వారి తల్లిదండ్రులను గౌరవిస్తు ఉండాలని తెలిపారు పిల్లలు అందరూ తమ తమ విద్యను అబ్యసించే సమయంలో క్రమశిక్షణతో విద్యనుభ్యసించి ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు అలాగే ఎప్పటికీ కూడా అహంకారానికి పోకుండా నిర్ణతర విద్యార్థి లాగే వుంటూ నేర్చుకుంటూ వుండాలి అనిపిల్లలకు బోధించారు అలాగే పిల్లలని చిన్నప్పుడు హాస్టళ్లలో వేస్తుండడాన్నీ చూసి పెద్ద అయ్యాక తల్లిదండ్రులను వృద్ధాశ్రమలో వెయ్యద్దు అని కోరారు తల్లిదండ్రులు పిల్లలని చెడిపోవలని ఏప్పుడుకూడా చూడరని వృద్ధిలోకి రావాలిని కోరుకుంటారు అని ఈ సందర్భంగా తెలియచేశారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులచే ప్రదర్శించిన మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలు విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను అబ్బురపరిచాయి. ఈ వేడుకలలో పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలు ,పేరెంట్స్ పాల్గొని విజయవంతం చేశారు


## బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తికి సన్మానం

**ధర్మపురి (ఏప్రిల్ 27)ప్రజా జ్యోతి :**
జగిత్యాల జిల్లా ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తిగా విధులు నిర్వహించి హైదరాబాద్ లోని మెట్రోపాలిటన్ కోర్టు కు బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తి శ్యాం ప్రసాద్ ని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈసందర్భంగా జడ్జి శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి సన్నిధిలో ఉద్యోగం చేయడం అదృష్టంగా భావించానని ఇక్కడ ప్రాంత ప్రజలు మంచి మర్యాద కలవారని అన్నారు.కక్షిధారులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా లోక్ ఆదాలత్ లో న్యాయవాదులు అందరు కృషి చేశారని తెలిపారు.అనంతరం పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ఎంతో అన్యోన్యంగా ఉంటూ న్యాయవాదులకు మార్గదర్శిగా ఉంటూ ధర్మపురి ప్రాంత ప్రజల మన్ననలను పొంది మారుమూల పల్లెలలో లీగల్ న్యాయవిజ్ఞాన సదస్సుల ద్వారా అనేక కార్యక్రమలు నిర్వహించి విధి నిర్వహణలో భాగంగా బదిలీపై వెళు_న్న సందర్భంగా వారు ఎక్కడున్నా ఆయురారోగ్యాలతో కుటుంబ



సభ్యులతో సుఖంగా ఉంటూ వారు భవిష్యత్తులో మరెన్నో పదవులు స్వీకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అలుక వినోద్ కుమార్,కోశాధికారి జాజాల రమేష్ ,గ్రంథాలయ కార్యదర్శి సుంకే రాజు,ఎగ్జిక్యూటివ్ మెంబర్ కస్తూరి శరత్,అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్, న్యాయవాదులు రామడుగు రాజేష్, సాంబరాజుల కార్తీక్, కలమడుగు కీర్తి, కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కవులకు హైద్రాబాద్ రవీంద్రభారతిలో సన్మానం



**జగిత్యాల టౌన్, ఏప్రిల్27, ప్రజాజ్యోతి**
తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ జనజాగృతి కళా సమితి ఆధ్వర్యంలో కవి సాయంత్రం సోషల్ మీడియా గ్రూపు ఏడవ కవి సమ్మేళనం కార్యక్రమం హైదరాబాద్ రవీంద్ర భారతి కళా క్షేత్రంలో జరిగింది. ముందుగా మొన్న కాశ్మీర్ లో జరిగిన పహల్ గాం లో మృతి చెందిన వారికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు తదుపరి కార్యక్రమం ను ప్రారంబించారు రెండు రాష్ట్రాల నుండి పలువురు కవులు, రచయితలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన కవయిత్రి మార విజయలక్ష్మి ఐకేపీ ఎపియం కవి వోదెల గంగాధర్ కి శాలువ, జ్ఞాపికలతో సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు పొన్నం రవి చంద్ర, కవి సాయంత్రం గ్రూపు అధ్యక్షులు ముక్కెర సంపత్ చేతుల మీదుగా సన్మానించారు., ప్రజా కవి అందెశ్రీ హాజరై కవిత్యంపై, రచనలపై, ఉద్యమాలపై కవులకు దిశ నిర్దేశం చేశారు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ల నుండి పలువురు సాహితి వేత్తలు పాల్గొనగా సన్మానం పొందిన కవులను జిల్లాకి చెందిన కెవి నరేందర్, బూర్ల చంద్రశేఖర్, కట్టి వేణు, చింతల గంగాధర్, శ్రీలక్ష్మి, లావణ్య, లక్ష్మి, మాడిశెట్టి శ్రీనివాస్, అనిత, బండి విజయ్, కోల. శ్రీనివాస చక్రవర్తి ఇంకా పలువురరని అభినందించారు.

# 25 ఏళ్ల గులాబీ జెండా ప్రస్థానం - కీలక ఘట్టాలు





**ధర్మపురి (ఏప్రిల్ 27)ప్రజా జ్యోతి :**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో టీఆర్ఎస్ ఏర్పాటు ఓ సంచలనం. ఇందుకోసం హైదరాబాద్ లోని జలదృశ్యం వేదికైంది. 2001 ఏడాదిలో ఏప్రిల్ 27 కొంతమంది తెలంగాణవాదుల సమక్షంలో కేసీఆర్ ఈ పార్టీని ప్రకటించారు. టీడీపీకి రాజీనామా చేసిన కేసీఆర్.. పార్టీ ఆవిర్భావ సభలో కీలక ప్రసంగం చేశారు. తెలంగాణ ఏర్పాటే ఏకైక అజెండాగా టీఆర్ఎస్ వస్తుందని స్పష్టం చేశారు. పార్టీ ఏర్పడిన కొద్దిరోజుల్లోనే స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. ఇందులో పోటీ చేసిన టీఆర్ఎస్... పలు స్థానాల్లో విజయం సాధించింది. ఇదే క్రమంలో తెలంగాణలోని పది జిల్లాల్లోనూ సభలు.. పాదయాత్రల పేరుతో రాష్ట్ర ఏర్పాటు విషయంలో భావజాలవ్యాప్తికి ఎంతో కృషి చేసింది. ప్రత్యేక తెలంగాణ కోసం 2004లో కాంగ్రెస్ పార్టీతో చేతులు కలిపింది. ఈ ఎన్నికల్లో 42 స్థానాల్లో పోటీ చేసి.. 26 స్థానాల్లో విక్టరీ కొట్టింది. 6 పార్లమెంట్ స్థానాలకు పోటీ చేసిన టీఆర్ఎస్... ఐదింట్లో గెలిచి విజయబావుటా ఎగరవేసింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ పై టీఆర్ఎస్ ఒత్తిడి తీసుకువచ్చింది. ఈ క్రమంలో కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ.. ప్రణబ్ ముఖర్జీ కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ ఏర్పాటుకు మద్దతుగా దేశంలోని 36 పార్టీలు అనుకూలంగా లేఖలు ఇవ్వటంలో టీఆర్ఎస్ పాత్ర ఎంతో ఉందని చెప్పొచ్చు. ముఖ్యంగా ఆయా పార్టీలను ఒప్పించటంలో కేసీఆర్ కీలకంగా వ్యవహరించారు. తెలంగాణ ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ... ప్రభుత్వం నుంచి టీఆర్ఎస్ బయటికి వచ్చింది.నాడు యూపీఏలో కేంద్రమంత్రులుగా ఉన్న కేసీఆర్. ఆలె నరేంద్ర రాజీనామాలే కాకుండా.. రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నవారు కూడా రాజీనామా చేశారు. కరీంనగర్ నుంచి ఎంపీగా ఉన్న కేసీఆర్ రాజీనామా చేశారు. ఇదే స్థానం నుంచి తిరిగి పోటీ చేసి బంపర్ విక్టరీ కొట్టారు. ఈ విజయం టీఆర్ఎస్ చరిత్రలో ఓ మైలురాయి అని చెప్పొచ్చు. ఆ తర్వాత ఎన్నో ఎత్తుగడలను ఎదుర్కొంది టీఆర్ఎస్. పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరటం వంటివి చకచక జరిగిపోయాయి. పార్టీ అధినేత కేసీఆర్ టార్గెట్ గా పలువురు నేతలు తీవ్ర విమర్శలు కూడా చేశారు. 2009 ఎన్నికల్లో మహా కూటమిలో చేరింది టీఆర్ఎస్. చంద్రబాబుతో చేతులు కలిపారు.ఇందులో కమ్యూనిస్టు పార్టీలు కూడా ఉన్నాయి. ఈ ఎన్నికల్లో ఘోరమైన ఫలితాలను చవి చూసిది టీఆర్ఎస్. కేవలం 10 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీలతో సరిపెట్టుకుంది.ఇందులో కేసీఆర్ మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానం నుంచి గెలిచారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పోలీసు ఉద్యోగాల భర్తీ సమయంలో ఫ్రీజోన్ పై సుప్రీం తీర్పునిచ్చింది. సరిగ్గా ఈ పరిణామమే మలిదశ తెలంగాణ ఉద్యమానికి బీజం వేసినట్లు అయింది. రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ దీక్షకు సిద్ధమయ్యారు.ఆ తరువాత కేసీఆర్ అరెస్ట్ కావటం ఆ వెంటనే ఖమ్మం తరలించారు. అయితే ఆయన దీక్షను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అక్కడ్నుంచి హైదరాబాద్ నిమ్స్ కు తరలించగా దీక్షను కంటిన్యూ చేశారు. ఓ వైపు విద్యార్థి లోకం భగ్గుమంది.

**తెలంగాణ వ్యాప్తంగా నిరసనలు..**

ఆందోళనలతో అట్టుడికిపోయింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఏర్పాటుపై కేంద్రం ప్రకటన చేసింది.సీమాంధ్ర నేతల రాజీనామాలు, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ఏర్పాటు ప్రకటనపై కేంద్రం వెనక్కి తగ్గింది. ఈ నేపథ్యంలో జేఏసీ ఏర్పాటైంది. ఇందులో కేసీఆర్ కీలక పాత్ర పోషించారు. అప్పటి వరకూ సొంతగా పోరాడిన టీఆర్ఎస్ ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జేఏసీలో ముందువరుసలో నిలిచింది.రాష్ట్రంలోని ప్రధాన పార్టీలపై రాజకీయంగా ఒత్తిడి తీసుకురాగలిగింది. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించటం ఆ ఎన్నికల్లో భారీ విక్టరీ సొంతం చేసుకుంది. ఇలా 2014 వరకు ఉద్యమాన్ని తీసుకువచ్చింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది. దీంతో టీఆర్ఎస్ పాత్రపై అనేక ఊహాగానాలు వచ్చాయి. కాంగ్రెస్ విలీనమవుతుందని అంతా భావించారు. కానీ ఇదే ఏడాది జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ ఒంటరిగా పోటీ చేసి విజయం సాధించింది. తొలిసారిగా అధికారాన్ని కైవసం చేసుకుంది. సీఎంగా పార్టీ అధినేత కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లిన టీఆర్ఎస్ 2018లోనూ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. 88 సీట్లలో గెలిచి తిరుగులేని రాజకీయశక్తిగా మారిపోయింది. ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లో ఎంట్రీ ఇవ్వాలని భావించిన కేసీఆర్ పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా (బి ఆర్ ఎస్) మార్చేందుకు సిద్ధమయ్యారు. 2022 అక్టోబరు 5న దసరా రోజున తెలంగాణ భవన్ లో జరిగిన సర్వసభ్య సమావేశంలో పేరు మారుపై 6 ఎమెల్యేలు మంది తీర్మానాన్ని ప్రతిపాదించారు. 283 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. మధ్యాహ్నం 1.19 గంటలకు తీర్మానంపై సంతకం చేసిన అనంతరం సభ్యులు ఆమోదించిన తీర్మానంపై కేసీఆర్ ప్రకటన చేశారు. వసంత్ విహార్ పార్టీ కార్యాలయం నిర్మాణ దశలో ఉన్న కారణంగా ఢిల్లీలోని సర్దార్ పటేల్ మార్గ్ తాత్కాలిక పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ఏర్పాటుచేశారు. ఈ ప్రారంభోత్సవానికి ముందు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన రైతు నాయకులు, ప్రముఖ రాజకీయ నాయకులతో సమావేశాలు నిర్వహించారు. 2022 డిసెంబరు 22న తెలంగాణ శాసనసభ, తెలంగాణ శాసనమండలిలో టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మారుస్తూ బులెటిన్ జారీ అయింది. 2023 జనవరి 18న ఖమ్మం పట్టణం శివారులోని వీ వెంకటాయపాలెంలో బీఆర్ఎస్ పార్టీ పేరుతో తొలి సభ జరిగింది. ఇందుకు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమిపాలైంది. 119 స్థానాలకు గాను కేవలం 39 స్థానాలను మాత్రమె గెలిచింది. దీంతో ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాల్లో పోటీ చేసి కనీసం ఖాతా కూడా తెరవలేకపోయింది. బీఆర్ఎస్ చరిత్రలోనే ఇది తొలిసారి. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. మండలిలో మధుసూదనచారి ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా ఇవాళ (ఏప్రిల్ 27) వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తి వద్ద భారీ సభను తలపెట్టారు.

## సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

**మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:**
రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ఆదివారం పట్టణంలో ని అతియా బేగం కుటుంబ సభ్యులతో వారి ఇంట్లో వారితో కలిసి వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, రాష్ట్ర సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ అందె మారుతి బాపూజీ సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ ఈ పథకం పేద ప్రజల కడుపు నింపుతుందన్నారు. రాష్ట్రంలో దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరు పేద లందరికి పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం కార్యక్ర మం చేపటామన్నారు. ఈ పథకం పక్కగా అమలుపర్చేందుకు రేషన్ షాపుల ద్వారా లబ్దిదారులకు లోటుపాట్లు ఉంటే సరి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరే రాజకుమార్, మొహమ్మద్ రహీముద్దీన్, మహమ్మద్ అనాస్, మహమ్మద్ మదర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ జపాన్ బ్రౌన్ బెల్ట్ సాధించిన కరాటే విద్యార్థి





**మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:**
అంతర్జాతీయ జపాన్ కరాటే బ్రౌన్ బెల్ట్ కు జె.కె.ఎ ఇండియా షోటోఖాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా నుండి జపాన్ బ్రౌన్ బెల్ట్ పరీక్షకు ఎంపికైన మెట్ పల్లి మండలం లోని బండలింగాపూర్ కు చెందిన కరాటే విద్యార్థి. ఆదివారం రోజున జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా కరీంనగర్ జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు బొల్లి ఐలయ్య ఆధ్వర్యంలో కరీంనగర్ లో నిర్వహించినా బెల్ట్ పరీక్షా కార్యక్రమంలో ఉత్తీర్ణత సాధించిన కరాటే విద్యార్థులు వై. హస్వంత్ కు తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు, ప్రధాన పరీక్షా నిర్వకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ ప్రశంసా పత్రాలు, బెల్టులు, పథకాలు అందజేశారు. అనంతరం కరాటే శిక్షకులు నవీన్ మాస్టర్ ను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో 100 మంది వివిధ మండలాల నుండి కరాటే విద్యార్థులు పాల్గొన్నట్లు జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా తెలంగాణ స్టేట్ ప్రధాన కరాటే శిక్షకులు రాపోలు సుదర్శన్, జగిత్యాల జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే శిక్షకులు నవీన్, తల్లిదండ్రులు, కరాటే విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలం కోస్తుండగా హార్వెస్టర్ దగ్ధం

**తప్పిన ప్రమాదం**

**ఎదుఃఖంలో హార్వెస్టర్ యజమాని**



**భీమారం రూరల్ ,ఏప్రిల్27, ?ప్రజాజ్యోతి**
జగిత్యాలజిల్లా లోని భీమారం మండలం మన్నెగూడెం గ్రామములో వరి పొలం కోస్తుండగా ఈ ఎండలకు ప్రమాదవశాత్తు పెడిమేల గంగాధర్ కు చెందిన వరి కోత మిషన్ హార్వెస్టర్ దగ్ధంఅయినది బీమారం కు చెందిన రైతు పొలంలో వరి కోస్తుండగా ఎండ వేడిమి కి హార్వెస్టర్ లో ఒక్కసారిగా ఇంజన్లో మంటలు చేలరేగి దగ్ధమైనది ఒకేసారి వరి కోత మిషన్ ఇలా మంటలు చెలరేగడంతో గమనించిన డ్రైవర్ అప్రమత్తమై అందులోంచి దూకేసి ప్రాణాలు కాపాడుకున్నాడు హార్వెస్టర్ కాలుతున్న దృశ్యాన్ని గమనించిన దగ్గరలోని రైతులు గ్రామస్తులు అప్రమత్తం అయి మంటలు ఆర్పారు.

## ద్విచక్ర వాహనాలు డీ తీవ్ర గాయాలు

**భీమారం రూరల్ ,ఏప్రిల్ 27,ప్రజాజ్యోతి**
జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ శివారులో రెండు ద్విచక్ర వాహనాలు డీ.. ఇద్దరికీ తీవ్ర గాయాలు మన్నెగూడం కు చెందిన సుందరిగిరి శంకర్ తీవ్రగాయాలయ్యాయి వీరిని చికిత్స నిమిత్తం జగిత్యాల ఆస్పత్రికి తరలింపు... వివరాలు తెలియాలిసి ఉంది